వనితాలోకం:

# శారదరాత్రి

## పంతలు శ్రీరామశాస్త్రి

అసలే శరత్కాలం; అందులోనూ పున్నానికి దగ్గరరోజులు - వెన్నెల వైభవం చెప్పేదేముంది! రవంత చలి సంచలిస్తూ ఉన్నా వెన్నెలను వదిలిపోయి పడుకో బుద్ధిపుట్టలేదు శారదకు—

అలవాటు ప్రకారం సాయంకాలం ఆరున్నరకే భోంచేసేరు, శారదా, ఆమె మేనకోడలు కుముదమున్నూ - భోజనంకాగానే, శారద వక్కపొడి వేసుకొంది, కుముదం ఒక యాలకకాయ వేసుకొంది; ఇదీ నిత్యం అలవాటుగా జరిగే సంగతే—

అయితే సాయంకాలం భోజనానంతరం కుముదానికి తన స్కూలు పుస్తకాలు చదువుకోడం అలవాటు - కాని, ప్రస్తుతం ఆ సావకాశంలేదు - మెట్రిక్యులేషను సప్లిమెంటరీ పరీక్షకు కూర్చుంది - న్యాయంగా మార్చి పరీక్షలోనే బాగా పాసయి ఉండును - కాని, వేళకి టైఫాయిడు జ్వరం కాసింది - అయితే ఇప్పుడు చెడిపోయిందేం లేదు; అంతకంటె చాలా మంచి మార్కులు వస్తాయిప్పుడు; ఫస్టుక్లాసుకి ఏ అనుమానం లేదు. కాగా, కుముదానికి ఇటీవల సాయంకాలం భోజనం కాగానే తప్పకుండా చదవవలసినవి అంటూ ఏమీ పుస్తకాలు లేవు - అత్తయ్య, భాషాభివృద్ధికని చెప్పిన ఇంగ్లీషు నవలలు వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు, ట్రెజర్ ఐలెండు, ప్రైడ్ ఎండ్ ప్రిజుడిస్ మొదలయినవి చదువుతూంది; కాని, వాటికి అడుగడుగునా అత్తయ్య సహాయం ఉంటూ ఉండాలి. ఇప్పుడు అంతగా తొందరలేని చదువును గూర్చి అత్తయ్యను ఇబ్బంది పెట్టడం దేనికి? ఇబ్బంది అంటే మరేం లేదు, రాత్రి భోజనం (అంటే సాయంకాలం ఆరున్నర గంటల భోజనం) కాగానే వక్కపొడి వేసుకొని, పడకకుర్చీలో ఒక్క అయిదు నిమిషాలు విశ్రాంతి తీసుకొని, తరవాత, మర్నాడు తాను స్కూలులో చెప్పవలసిన పాఠాలను కొంతసేపు శ్రద్ధగా చూసుకొని, దిద్దవలసిన కాంపొజిషన్లు వగైరా ఉంటే దిద్దుకొని, తరవాత మంచంమీద పడుకొని పేపరు చదువుకోడం - సామాన్యంగా పేపరు చదువుతూ ఉండగానే నిద్రవస్తుంది. ఒకవేళ రాకపోతే, అప్పుడు స్కూలు లైబ్రరీ నుండి తెచ్చుకున్న నవల కొద్దిగా చదవడం నిద్రవచ్చే పర్యంతమూను - ఇలా నిద్రవచ్చే సాధనంగా ఉపయోగించుకోడం వల్ల, ఒక్కొక్క పుస్తకం చదవడం చాలా రోజులు పట్టేదిగాని, ఆమాత్రం చదివేవాళ్లు కూడా మరెవరూ స్కూల్లో లేకపోవడం వల్ల, ఆమె ఎల్లప్పుడూ ఎంతో చదువుతున్నట్టుగానే లెక్క.

నాటిరాత్రి మాత్రం అన్నీ అలవాటుకు విరుద్ధంగానే జరిగాయి - కుముదం యాలక్కాయ వేసుకుంటూ మేడ ఎక్కి "అత్తయ్యా వెన్నెల చూడ్డూ ఎంత బాగా వచ్చిందో!" అంది.

ఇద్దరూ వెన్నెల చూస్తూ కొంతసేపు నిలబడిపోయారు. తరవాత, అత్తయ్య వద్దంటున్నా కుముదం అత్తయ్య పడకకుర్చీ మీదికి తీసుకొనివచ్చింది. మేడ అని అంత పెద్దది కాదు; చిన్న డాబా; అందిమీద ఒకప్రక్కనూ చిన్న రేకుల షెడ్డు—అసలు ఇల్లే చిన్నది. అయితే ఒకరితో సంపర్కం లేకుండా అన్ని హంగులూ నుయ్యీ, పంపు, ఎలక్ట్రిసిటీ అన్నీ కలిగినది. వాళ్లకు కావలసినదీ అదే - ఎంత చిన్నదయినా బాధ లేదు; ఉన్న కాస్త శుభ్రంగాఉంటే చాలును - వెనకనున్న వంటగదిలో ఇంటివారె ఏవో పాతసామానులు ఉంచి తాళం వేసుకున్నారు. తమకింద ఉన్నా దాని ఉపయోగం ఏమీ లేదు; భోజనం హోటలు నుండి వస్తుంది.

కొంతసేపు ఇద్దరూ పిట్టగోడ నానుకుని నిలబడి వెన్నెలలో తన్మయత్వం చెందినతరవాత ఏదో జ్ఞాపకం వచ్చినట్లు శారద అంది- "కుముదం, ఇవాళంచేలో ఈమధ్యను ఉన్నపాటి చలికూడా లేదు. ... బాగుంది. నా పెన్నూ, పేడ్డూ(ఇ... కొనివస్తావు?" అంది. కుముదం "... తెస్తానత్తయ్యా!" అంటూ ... తీసుకొని వస్తూ మెట్లెక్కుతూ "... వాళ్ల ఉత్తరానికి జవాబు రాస్తా... అంది.

శారద: నేనా మాటే మరిచిపో... వేరే ఉద్దేశంతో కలం, కాగితాలూ ... న్నాను. సరే, ఉత్తరం కూడా రా... నిన్న రాత్రి సినీమానించి వచ్చే... గంట దాటిపోయింది; నాకే ... లేదు-అందుకే నే నెప్పుడు శని... సినీమాకి వెళ్లడం మంచిదంటాను-... పగలు నిద్రపోవచ్చును. నీకు పగ... పట్టదు-అసలు చిన్నపిల్లలు పగలు ... పోవడమే మంచిదిలే - మరిప్పుడై... కోసు—పోయి, ఏదయినా చదు... పడుకో—

కుముదం: అలాగే నత్తయ్యా! ... కొంచెం వేగం పడుకో - రే... స్కూలుకి వెళ్లాలి. ఈమా రెప్ప... వారం తప్ప సినీమాకి వెళ్లొద్దు - ... వాళ్ళకి మన కిప్పుడు రావడానికి ... రాసేస్తావుకదూ?

శారద: అలాగే రాయాలను... న్నాను. అయినా పరీక్షలయి... గనక, నీకు సరదాగా కొన్నాళ్లు ... రావాలంటే వెళ్లొచ్చును - కాని, ... చూపులకనిమాత్రం వద్దు—

కుముదం: నువ్వరాందీ నే నసలు ... వెళ్ళను - నా కక్కడ ఏమీ తో... పోనీ పుస్తకాలు పట్టుకొనిపోయి ... కొందామంటే కూడా చదువు సా... అబ్బబ్బ, ఒకటే గోల ఇంటిల్లి ... ఆర్నెల చిట్టితమ్ముడు మొదలు అ... అమ్మమ్మవరకూ తెరిపిలేకుండా ... గోల - అందుకే నాన్న తరుచూ ... దగ్గర ఉండరు.

శారద: మరి నీకు వాళ్ళతో ... గోలచెయ్యాలని ఉండదూ?

కుముదం: మొదట్లో, అంటే ... రాకమునుపు అంతే, కాని, ఇప్ప... గొడవ గొడవలాగ ఉంటుంది.

శారద: మీ అమ్మ, అమ్మమ్మ, ... చెల్లెళ్ళు తమ్ముళ్లూ చేసేగోలకే ... న్నావు కదా, రేపు పొద్దున్న ... అత్తవారిల్లు పదిమంది గల కుటుం... ఆ గోలంతా ఎలా భరిస్తావు? అని—

కుముదం: అసలు నేను పెళ్లిచేసు... కదూ అటువంటి అవసరం కల... మరి నువ్వు రాసుకో, నేను పోయి ... కుంటాను, నువ్వెప్పు డక్క... అప్పుడే నేనూ వస్తానని రాసీ—

సంపూర్ణ శరత్ సాహిత్యం
*40 పుస్తకాలలోనూ..
14 సంపుటములుగానూ..
వెలువడినాయి! వివరాలకు...
దేశికవితామండలి. విజయవాడ 2


కుముదం క్రిందకు వెళ్లిపోయింది. శారద కుర్చీలో వెనక్కు చేరగిలబడి కళ్లుమూసుకొని ఆలోచించసాగింది. ముందుగా ఉత్తరం రాసేస్తే, తరవాత రెండవది తాపీగా ఆలోచించి రాయవచ్చును—

ముందుకి వంగి, స్టూలుమీద అట్టపెట్టి, తొందరగా ఉత్తరం రాయడం ఆరంభించింది. కాని, అంతలోనే, సరే ఇప్పుడేం తొందరవచ్చింది? అయినా రానని రాసే దానికి పెద్ద కవరెందుకు, రేపొద్దున్న ఒక కార్డు తెప్పించి రాసిపడేస్తే పోయింది - అనుకొని కలం ముడిచి, ప్రక్క నుంచి, మళ్లీ వెనక్కు చేరగిలబడి ఆలోచనలో పడింది—

మధ్యాహ్నం స్కూలు విడిచిపెట్టేక ఇంటికి వస్తుంటే సత్యవతి తనతో అంది– "అలా ఎప్పుడూ ఏవో పెద్దపెద్ద పుస్తకాలు చదువుతూ కూర్చోకపోతే ఏవయినా కథలు రాయకూడదూ? మన స్త్రీల సమస్యలను గూర్చిన కథలకి ఏదో బహుమతికూడా ఇస్తామన్నారు ఆంధ్రపత్రికలో—" సత్యవతి అంత ఉత్సాహంగా సూచించిన అంశానికి తన సమాధానం ఇది - "సమస్యలను గూర్చికదూ రాయాలి - అసలు నాకే సమస్యలూ లేవు. ఉన్నవాళ్ళే రాస్తారు"— అప్పుడు వెంటనే సమాధానం చెప్పడంలో ఏమీ సంకోచం లేకపోయింది గాని, ఇప్పుడిలా వెన్నెలలో కూర్చున్నప్పుడు అంత నిబ్బరంగా సమస్యలు లేవనిపించడంలేదు. అంతే కాదు, ఈ కొద్దిగంటలకాలంలోనూ 'అసలు నాకే సమస్యలూ లేవు' అన్న మాట అప్రయత్నంగా అసందర్భంగా ఇన్ని మార్లెందుకు మనసులో పొడుచుకొని రావాలి? లేవు లేవని, ఇంత గట్టిగా అనుకోవడం నిజంగా ఉండడానికి చిహ్నం కాదుగదా?

అబ్బే, తానూరికే తన నీడనే చూసి బెదిరిపోతోంది గాని, నిజానికి ఎంతగా వెతికి చూసినా తనకున్న సమస్య లేమిటి? తనకు చదువూ సంస్కారమూ ఉన్నాయి - నిర్వహించవలసిన బాధ్యత లేమీ లేవు - ఒకరిమీద ఆధారపడి ఉండవలసిన అవసరం లేకుండా నిక్షేపంలాంటి గవర్నమెంటు ఉద్యోగం ఉంది; రిటైరయినాక పెన్షనిస్తారు; అంతేకాక, నెలనెలా తాను సేవింగ్సు బేంకులో నిలవచేస్తున్న డబ్బు లేకపోలేదు - ఒక్కనాటికయినా తాను ఇతరుల దయాధర్మాలమీద ఆధారపడి ఉండవక్కరలేదు; తాను సర్వవిధాలా స్వతంత్రురాలు - ఇదే నిజం నిజం నిజం! తన కెటువంటి సమస్యలూ లేవు, సందేహమేం లేదు స్పష్టమే—

అయితేమాత్రం, అనేక పరిస్థితులమిళనంవల్ల ఏర్పడినది, తన ప్రత్యేకస్థితి. కాని, తనకే సమస్యలూ లేకపోవచ్చును. కాని,



పెళ్లి నాడు "కిమానో" (మధుపర్కం) ధరించిన జపానీస్ వధువు.

మొత్తానికి స్త్రీలోకానికి సమస్యలు లేవా? వాటిని ఏవిధంగా వెలార్చడం? ఉన్న సమస్యలలోకల్లా ముఖ్యమైన వేవి? వాటికి ఎటువంటి పరిష్కారమార్గం సూచించడం? ఈ రాత్రి ఏవిధంగానయినా సరే, స్త్రీల ప్రధాన సమస్యలకు సంబంధించిన, ఒక కథ రాసితీరవలసిందే—

పడక్కుర్చీలో కళ్లుమూసుకొని ఆలోచించసాగింది. తీరా ఆరంభించాలనే సరికి మొదట అనుకొన్నంత సులభంగా తోచలేదు - ఏమిటి వ్రాయడం? ఎట్లా వ్రాయడం? శారద తరచుగా తెలుగులో పత్రికలూ, నవలలూ చదివేదికాదు; ఎప్పుడయినా చదివినా ఇందులో ఏముందిలే అని విమర్శించాలనే దృష్టితోనే చదివేది. ఎవరయినా ఫలానా ఈ కథ బాగుందనిగాని, ఈ రచయిత కథలు బాగా ఉంటాయనిగాని అంటే, ఆఁ ఏముంది, ఇటువంటిదే ఒక కథ ఆ మధ్యను ఇంగ్లీషులో చదివినట్టు జ్ఞాపకం, అనో, ఆఁ మన వాళ్లూ రాస్తారుగాని, కథ చదివితే కథ చదివినట్టే ఉంటుంది; గాని, నిజంగా వ్యక్తులను చూస్తున్నట్టనిపించదు, అనో అంటూ ఉండేది-ఇది సామాన్యంగా తెలుగు






లోని అధునాతన రచనలను గురించిన ఆమె ధోరణి. ఇక, ముఖ్యంగా స్త్రీలను గూర్చి పురుషులు వ్రాసిన రచనల్లో, "స్త్రీలను గూర్చి నిజంగా తెలుసుకొని రాసేవా రెవరూ లేరు; ఊరికే ఊహించిరాయడమే, అంటే యథార్థం కంటె వాళ్ల భావనలనే మనం వాటిల్లో చూడగలము" అనేది. ఇక, స్త్రీలనుగురించి స్త్రీలే రాసిన వాటి మూలంగా కూడా ఆమెకు తృప్తికలిగేది కాదు - మగవాళ్లేది ఎలా రాస్తే దాన్ని గుడ్డిగా అనుకరించడమే వీళ్లు చేసేదంతా - ఇందులో స్వతంత్రమయిన రచన అంటూ ఏమయినా ఉంటేకదా విమర్శించడానికి? అసలు వర్ణనలుకూడా పురుషుల దృక్కోణం నుంచే జరుగుతాయి అంతేకాదు, సగం మట్టుకు స్త్రీలపేరుతో ఉన్న రచనలు స్త్రీలవో, వాళ్ల పేర్లతో పురుషులు చేసినవో అనుమానం." ఇంత నిశితంగా విమర్శించే శారదకు తాను స్వయంగా వ్రాయబోయే సరికి ఏమిటి రాయాలి? ఎలా రాయాలి? అస లెందుకు రాయాలి? అన్న ప్రశ్నలన్నీ పెద్ద సమస్యలయి కూర్చున్నాయి - తా మేమిటి రాస్తున్నారో, అస లెందుకు రాస్తున్నారో తెలియకుండా రాస్తారని లోగడ తా నెందరినో విమర్శించినట్టే, గాని ప్రస్తుతం తన పరిస్థితీ అల్లాగే ఉంది - జీవితంలో కొన్ని కొన్ని పనులు అట్టే ఆలోచన లేకుండా అదే సహజమన్నట్టు చేసేస్తాము. వాటి ఫలితాలు తరవాత ఎంతకాలమో కని పిస్తుంటాయి; మంచయినా చెడ్డయినా సరే అనుభవించక తప్పదు - కొన్ని కొన్ని విషయాలగురించి, ఎంతో ఆలోచించి, ఎందరో మనకు ఆత్మీయులన్న వారితో చర్చించి, చర్చించి, చివరికి ఒక నిశ్చయానికి రాలేకపోతూ ఉంటాము; మనం నిశ్చయానికి వచ్చే వేళకు తరుణం మించిపోతుంది; అంతా గతజల సేతుబంధనమే - గొప్పగొప్ప వాళ్లు చేసిన మహా ఘనకార్యాలకికూడా చాలా సందర్భాలలో తాత్కాలికమయిన ఉత్సాహోద్రేకాలే మూలకారణం—

శారదకు తన మనస్సు పరిగెడుతున్న ఈ రకమయిన ధోరణికి తనమీద తనకే చాలా కోపం వచ్చింది. దీనంతటికీ అర్థం ఏమిటి? దేనిగురించీ పెద్దగా ఆలోచించ నక్కరలేదు - ఆలోచనకంటె ఆలోచించక పోడమే మేలు. ఎప్పటి కేది మనస్సును లాగితే అదే మేలైనది - ఇది ఒకరకం పలాయనవాదం కాదా? అశక్తులు, అసమర్థులు, తమ కేది కావాలో తాము తెలిసికోలేని వారూ లోకంలో ఎందరో ఉండవచ్చును. కాని, అంతమాత్రంలో వారి పంథ అనుసరణయోగ్య మెల్లా అవుతుంది? అటువంటి వాళ్లకు ధైర్యంగా కర్తవ్యనిర్దేశం చేయ గలిగి, తమకేది కావాలో, తాము దేనినుంచి తప్పించుకోగోరుతున్నారో తెలుసుకొనే లాగ చెయ్యాలి.

శారదకు హఠాత్తుగా లోపలినుండి ఇంత సేపూ లేని ఉత్సాహం పుట్టుకొనివచ్చి నట్లయింది. ఔను, నిజమే, ఈనాడు స్త్రీకి ముఖ్యంగా కావలసింది తన్ను తాను తెలుసుకోడమే; తన కేమిటి కావాలో అందు కోసం వేటిని త్యాగం చెయ్యవలసి ఉంటుందో తెలుసుకోడమే - ప్రస్తుతం తాను ఏ బాదరబందీ లేకుండా, ఎవరి ఆగ్రహానుగ్రహాలమీద ఆధారపడకుండా ఉండ గలుగుతున్నాది అంటే అందుకు తన కర్తవ్య నిశ్చయమే కారణము. తన జీవితంలో లోకం వింతగా, విశేషంగా చెప్పుకోవలసిన మహత్తర సంఘటన లేమీ లేకపోవచ్చును. నిజానికి హఠాత్తుగా అంత సంచలనం కలిగి మహత్కార్యాలను సాధించేవాళ్ళ జీవితాలు చూచి ఆనందించ దగినవే గాని, అనుకరించడానికి మాత్రం అసాధ్యమయినవి. కాగా, సాధారణ స్త్రీ నిత్య జీవితంలో, ఒక పంథ ఏర్పరచుకొని, దానిని విడిచిపెట్టకుండా సాగిపోవడంలో గల ధైర్య సాహసాలే నేడు లోకానికి కావాలి అందుకు తగిన ఉపకరణం తన జీవితమే - దీనివల్ల పతితలకు ప్రయోజనం కలిగినా కలగకపోయినా తాను నిశ్చయంగా ఇవ్వగలిగిన సందేశం మాత్రం ఇదే.

కుర్చీలో వెనక్కి జేరగిలబడి కళ్లు మూసుకొని ఆలోచించినప్పుడు ఉన్నంత విస్పష్టంగా లేదు భావన ముందుకు వంగి, కాగితంమీద కలం పెట్టబోయేసరికి. కాని, ఈమారు ఇందాకటికంటె ఎక్కువ పట్టుదలతో వ్రాయాలనుకొంది. కొంచెంసేపు పెదవులదగ్గర పెన్ను పెట్టుకొని ఆలోచించి సరే, ఏ పేరయితే నేం, అవసరమయితే తరవాత మార్చుకోవచ్చు ననుకొని, కాగితం మధ్యను తనకు సహజమయిన గుండ్రని సొంపైన అక్షరాలతో 'కర్తవ్య పథం' అని రాసింది. మళ్ళీ కొంచెం ఆలోచించి, 'కర్తవ్య' అన్న అక్షరాల క్రింద గీత గీసి, క్రిందను బ్రాకెట్లో 'జీవిత' అని రాసింది.

* * *

ఎందుకే సరసూ! అత్తయ్య ఏడుస్తున్నాది?

అమ్మా! అమ్మ ఎప్పుడూ అంతేలే—

ఉత్తినే ఏడుస్తుందా? మామయ్య కొట్టాడేమో?

నాన్న ఎప్పుడూ కొట్టరు—

అయితే మరెందుకేడుస్తుంది?

ఎందు కేమిటి ఇన్నాళ్లూయి చూస్తున్నావు - తెలీదూ!

నాకేమీ తెలీదే - అసలు అత్తయ్య ఏడుస్తుందనే నాకు తెలీదు. అయితే ఎందు కేడుస్తుందంటావు?

నేను చెప్పనని ఎవరితోనూ చెప్పవు కదా!

ఉఁహూఁ ఎందుకు చెప్తాను? ఊఁ

ఏమీ లేదు, నాన్న ఎవత్తినో ఉంచుకొన్నాట్ట!

అంటే!

ఏమిటో నాకూ తెలీదు. డబ్బంతా దానికే నాన్న ఇచ్చేస్తారట.

డబ్బా! నిన్న సాయంత్రం చీరకొన్నానని అత్తయ్య డబ్బడిగితే మామయ్య లేదన్నాడు.

అదే - అందుకే అమ్మకి నాన్నంటే కోపం - నిన్న రాత్రి నాన్న ఇంటికి రావడం ఆలస్యం అయుంటుంది.

ఏమిటో, అస్తమానం మనల్ని తిడుతుందనుకుంటాము. గాని, అత్తయ్య తనమట్టుకు తాను ఏడవడమే నన్నమాట!

మరేమి టనుకొన్నావు? అమ్మచెప్పింది; పెద్దయి పెళ్లిచేసుకొన్నాక, అందరాడవాళ్లూ అంతేనుట! మీ అమ్మ ఎప్పుడూ ఇలా ఏడిచేది కాదూ?

ఊఁహూఁ అమ్మ ఎప్పుడూ సరదాగానే ఉండేది. నాకంత బాగా జ్ఞాపకం లేదుగాని, అన్నయ్యకి బాగా తెలుసును. మేము ఏంచేసినా ఎంత గోలచేసినా ఏమీ అనేది కాదు. నాన్నకి కోపంవచ్చి, అన్నయ్యను తిట్టినా, కొట్టినా నాన్నతో పోట్లాడేదట!

మీ అమ్మని నేను రెండుమార్లే చూసేను- నాకూ బాగా తెలీదు - కాని, మీ అమ్మ ఏమయిందో నీకు తెలుసునా?

చచ్చిపోయిందన్నారు - అప్పుడు చచ్చిపోయిందంటే ఏమిటో తెలీదు. చచ్చిపోయినవాళ్లని స్మశానానికి తీసుకుపోయి కాల్చేస్తారుట కదూ? అమ్మమ్మ చచ్చిపోయినప్పటిలాగ——

అవునులే, గాని, అసలు మీఅమ్మ చచ్చిపోలేదట - అప్పుడు అమ్మా, పిన్నివాళ్లు అనుకొంటూ ఉంటే విన్నాను. ఎవడినో తీసుకొని లేచిపోయిందట. అందుకే మీ నాన్న బెంగపెట్టుకొని చచ్చిపోయేట్ట——

* * *

సరసూ! ఎవ్వళ్ళూ లేకుండా చూసి, పొరుగువాళ్ల రామారావుతో మాటాడుతున్నావుకదూ? చెప్తానుండు——

చెప్పుకో, నాకేం భయమూ? నేనేం చేసేను, అత నేదో అడిగితే జవాబు చెప్పేను. అంతేకదా!

అదే, ఆ మాటలే అత్తయ్యతోనూ మామయ్యతోనూ చెప్పదువు గాని ఉండు.

నిజంగా చెప్పేస్తావుటే! ఇంతేనా మన స్నేహం? నీ రహస్యము నేను దాచిపెట్టడం లేదుటే?

నాకే రహస్యాలూ లేవు! అయినా ఎవ్వరూ లేనిసమయంలో నువ్వూ అతనూ పెరట్లోకి ఒక్కమా రెందుకు రావాలి?

నేను పువ్వులు కోసుకొందామని వచ్చేను. అత నెందుకు వచ్చేడో? నాకేం తెలుసును? ఏదో అడిగితే జవాబు చెప్పేను. అంతే - క్లాసులో మాష్టర్లడిగితే జవాబు చెప్తున్నాముకదూ!

అదీ ఇదీ ఒకటే?

ఎందు కింత గొడవ పెడుతున్నావు? నీకు కావలిస్తే నువ్వు ఎవరితోనయినా మాట్లాడు. నీ రహస్యం గాని...

ఛీ నా కసహ్యం.

పోనీలే - గాని, అమ్మావాళ్ళతో మాత్రం చెప్పకేం. అసలు నిజానికి మాట్లాడ్డం ఏం తప్పు లేదనుకో...

తప్పు లేదనుకొంటే మరెందుకే భయం?

తప్పు లేకపోయినా పెద్దవాళ్ళు తిడతారని—ఒట్టినే మాట్లాడితే ఏ తప్పూ లేదు, ఒకళ్లనొకళ్లు ముట్టుకొంటే తప్పు గాని.

ఇదిమాత్రం తప్పు కాకపోతే అదెందుచేత తప్పు?

నీతో మరి వాదించలేనే - శారదా! కొంపతీసి అమ్మావాళ్లదగ్గర మాత్రం అనకుమా?

నీ కర్మం, నాకేం...

* * *

సరసూ! ఇదివరకల్లా మాటాడ్డం తప్పు లేదన్నావు. ఇప్పుడు మరి, ఒకళ్లనొకళ్లు కౌగలించుకొని...

అబ్బ! ఉండవే, ఏమిటీ గోల! అమ్మావాళ్లకి వినిపిస్తుంది.

వినిపిస్తే వినిపించనీ, ఇవాళలాగయినా అత్తయ్యతో చెప్పకమానను——

ఏమిటే నీ జడిపింపు! మేం ప్రేమించుకొంటున్నాము. పూర్వం శకుంతలా దుష్యంతుడూ ఇలాగే ప్రేమించి పెళ్లిచేసుకొన్నారట!

పెళ్లిచేసుకొని మీ అమ్మలాగ రోజూ ఏడుస్తూ ఉండుగాని

ఎందు కేడుస్తాను? హాయిగా, మరెవ్వళ్లీ భయంలేకుండా, ఇలా ఒకళ్లనొకళ్లు కౌగిలించుకొని...

అబ్బబ్బ, వదులు, నన్ను పట్టుకొన్నావేమిటి?

శారదా! నీకు తెలీదే, ఆ సుఖం...

పోనీ, నా కక్కర్లేదులే

నీకింత గర్వం, అందమయినదాన్ని, తెలివయినదాన్ననేను. అందుకే నీ వేపు చూడ్డానికే మగపిల్లలు భయపడతారు.

కాక, వాళ్లు మనవేపు చూస్తే చాలు నన్నుటుండకుంటారా!

పోనీ, నీయిష్టం - గాని, అమ్మావాళ్లతో మాత్రం ఏమీ అనవుకదూ-అంటే నామీద ఒట్టు - అంతా మరొక్క నాల్నెల్లలో ఎలాగా తెలిసిపోతుందిగాని, అంతవరకూ బైటికి తెలియకూడదు.

* * *

సరసూ! ఇంతసేపూ ఎక్కడికి వెళ్లేవే!

బాగుందే నీమాట! ఇప్పుడే అయిదునిమిషాలకిందట పెరట్లోకి వెళ్లివచ్చేను.

అంటే పదకొండున్నరనించి ఒంటిగంటవరకూ అయిదునిమిషాలే కదూ? నేను టైము చూసుకుపోలేదు - నీకు రోజూ రాత్రి ఇదే సమయానికి పెరట్లోకి వెళవలసి వస్తుంది కదూ రెండుగంటలసేపు. ఈ జబ్బేమిటో అత్తయ్యా, మామయ్యా, కనుక్కొంటారులే...

అబ్బ, అంతా తెలిసి నన్నెందుకే వేధిస్తావు? నీ స్థితిలో నే నుంటే ఎంతో ప్రోత్సాహపరచి ఉందును-నువ్వు నన్నిలా రోజురోజుకీ గాభరా పెట్టేస్తున్నావుగాని- అయితే ఇంకెంత? మరొక్క నెలాళ్లు - అప్పుడు మరి నువ్విలాగ రహస్యం చెప్పేస్తానని నన్ను భయపెట్టడానికి వీలుండదు.

* * *

సరసూ! సరదాగా ఉండక ఎందు కేడుస్తావు?

ఏడవక మరేం చెయ్యమన్నావే శారదా! ఇదంతా నీమూలంగానే వచ్చింది——

నే నేం చేసేనే మధ్యని.?

ఏంచేసేవా? ఆవేళ రాత్రి నీకేం తెలియనట్టు నిద్రపోయినట్టు పడిఉంటే ఏమీ లేకపోయేది - లేచి గొడవచేసి, నన్ను చావనియ్యకుండా చేసేవు. ఇవాళ రాత్రి గదిలోకి వెళ్లడమంటే నాకేమిటో పీకపోయినట్టే ఉంది——

మనం ఒక పని చేసేక దానివల్ల వచ్చే బాధలన్నీ పడాలి. అందుకే నేను మొదటే వద్దన్నాను—అప్పు డేదో పెద్దసుఖం అనుభవిస్తున్నా నన్నావు.

ఆ సుఖం నీకేం తెలుసులే!

పోనీ నాకా సుఖమూ వద్దు, తరవాత ఆత్మహత్యా ప్రయత్నాలు, ఇలా సిగ్గుతో కుంగిపోడాలు ఇవేవీ వద్దు.

అలాగే దొరికేవరకూ అందరూ దొరలే.

ఇన్నాళ్లూయి నన్ను చూస్తున్నావు! నన్ను పట్టుకోలేకపోయావా?

నాకేం పట్టింది బాధ? నీ యిష్టం కొంపలంటే అజన్మాంతం పెళ్లిచేసుకోకుండా ఉండిపో; పెళ్లే కాదు, మగవాడిమీదనించి వచ్చిన గాలికూడా పీల్చకు——

మొదట గాలి పీల్చడము, తరవాత కబుర్లు

## ★ శారదరాత్రి ★

కొప్పుకోడమూగానే ప్రారంభమయిందిగానీ వ్యవహారం.

గొడ్డు గోతిలో పడితే తలొక బెడ్డ వేసే వాళ్ళేగాని, తీసేవాళ్ళెవరూ లేరుట.

మీ నాన్న మరే చిక్కూ లేకుండా చేసేసుగా. పెళ్లయిపోయింది—మరింకేం భయం నీకు?

ఉన్నదంతా ముందే ఉంది. ఇప్పుడు కాకపోతే తరవాత మరి ఆరు నెలల్లోపునే పురుడు వస్తే అప్పుడు తెలీదా? అసలీ లోపునే ఊళ్లోవాళ్లంతా ఏదో విధంగా తెలియజెయ్యకుండా ఊరుకొంటారా?

తెలిస్తేమాత్రం ఏం? తను రెండవ పెళ్లివాడు. కొన్ని సంవత్సరాలు మొదటి పెళ్లాంతో సంసారం చేసినవాడు. ఒక కూతురు కూడా ఉంది. అటువంటప్పుడు నీలోని ఈ మాత్రం లోపాన్ని భరించలేడా?

మనవాళ్ళు దేనికయినా సహిస్తారు గాని—

అటువంటివాడయితే వద్దే వద్దు. నేనయితేనా, ముందుగా ఉన్న పరిస్థితి అంతా స్పష్టంగా చెప్పి, ఇష్టపడితేనే చేసుకోమని ఉందును—

అలా చేస్తే, అనిఉండడమే మిగిలి ఉండును. ఎలా గడుస్తుందో ఈ రాత్రి? ఏ గొడవా లేకుండా ఈ ప్రాణం పోతే ఎంత బాగుండును!

* * *

శ్రీ రామచంద్రరావుగారికి!

మీరు ప్రేమలేఖ అనుకొని రాసిన అర్థంలేని కవిత్వంవంటి ఉత్తరం అందుకొన్నాను.

మీ కళ్లజోడు అద్దాలు దళసరి అయినవే కాక, చిత్రమయిన రంగుగలవికూడాను. జీవితంలోని ప్రధానమయిన అంశాల్లో శాస్త్ర కళ్లద్దాలు తీసిచూడడం నేర్చుకొండి.

చిన్నతనంలో పెళ్లిచేసుకొని, ఏడాదికొకరు చొప్పున పిల్లల్నికంటూ, సంసారపు బాదర బందీ పడలేక, భవిష్యత్తుమీద ఆశలేక, క్లబ్బులో చీట్లాటతోనూ చదరంగంతోనూ తమని తాము మరిచిపోవాలనే తాపత్రయంపడే మనుష్యులను ఎందరినో మీరూ చూస్తూనే ఉన్నారు.

మీ కున్న తెలివితేటలని సద్వినియోగం చెయ్యండి. ఇంకా బాగా చదవండి—

మీ కింకా ప్రేమలేఖలు రాయాలనే ఉబలాటం మిగిలిఉంటే, ఇతరత్రా తీర్చుకొండి, కాని, నన్నుమాత్రం బాధపెట్టకండి.

ఏ జవాబూ రాయకుండా మిమ్మల్ని భ్రాంతిలో ఉంచడం ఇష్టంలేక ఇంత స్పష్టంగా రాశాను—

శారద

* ● *

అన్నయ్యా!

నీ సలహాతో కూడిన ఉత్తరం అందింది- అది అందిన మర్నాడే వెంకటేశ్వర్లుగారు దర్శనమిచ్చేరు - వారికి చెప్పవలసిన దేదో చెప్పిపంపించాను—

ఇకముందెప్పుడూ నీ సలహాలను ఈ విధంగా కార్యరూపంలో పెట్టవద్దు- అసలు నాకు పెళ్లికి సంబంధించిన సలహాలంటూ ఎవ్వరూ ఇవ్వనవసరంలేదు—

నీమటుకు నువ్వు గృహస్థుగా ఎంత సుఖపడుతున్నదీ, నిన్ను చేసుకొని మా వదిన ఎంత సుఖపడుతున్నదీ నాకు తెలియనిది కాదు.

ఒంటరిగా ఉండి ఉద్యోగం చేసుకోడం నాకేమీ వింతగాలేదు; నన్ను గురించి ఏమీ గాభరా పడనక్కరలేదు - నా రక్షణకోసమని తాపత్రయ పడడం మరీ అనవసరం—

శారద

పోలీసు సబిన్స్పెక్టరు సంజీవయ్యగోడవ మహా చికాకుగా ఉంది—తగినట్టు బుద్ధి చెప్పాలి.

ఒంటరిగా ఉద్యోగం చేసుకొంటూన్న స్త్రీ అంటే, చాలును ప్రతీవారికీ పరకాయించి చూడాలనే బుద్ధి—

ఎదురింటి ఇన్స్యూరెన్సు కంపెనీ మేనేజరుగారి ఆడవాళ్ళు ఊళ్లో లేరు. ఆయన ఇదే అదనని వలపన్నబోయాడు. పాపం, మర్నాడే శలవుపెట్టి వెళ్లిపోయాడు—శలవులో ఉండగానే ఇంకొకచోటికి బదిలీ చేయించుకొన్నాడు.

సరస్వతి భర్త పోయాట్ట—నాకంటె పాపం తాను రెండేళ్ళు పెద్ద—పాతికేళ్ళ వయసుకే, లోకానికి తెలియని ఒక భర్త అదృశ్యమైపోడమూ, పేరుగల భర్త చావడమూ, అయిదుగురు పిల్లల సంరక్షణ భారం మీద పడడమున్నూ—ఏడాది కిందట చూసినప్పుడే మనిషి మనిషిలాగ లేదు; ఆరోగ్యంతోపాటు మొగంలోని అందమూ సౌకుమార్యమూ కూడా అంతరించాయి—

ట్రెయినింగులో సహాధ్యాయిని కామేశ్వరి ఎవరో బాగా వయసుమీరిన స్కూల్సు ఇనస్పెక్టరును పెళ్ళి చేసుకొందిట - అప్పటికే అంత లావుగా ఉండేది. ఇప్పుడెలా ఉందో!

లక్ష్మణమూర్తి—పట్నంలో బి. యే. చదువుతున్న కుర్రవాడు. పద్దెనిమిదేళ్ళకంటె ఉండవు. తన కంటెకి పదహారేళ్ళకంటె ఎక్కువ లేనట్టు కనిపిస్తానట. —పాపం, అమాయకుడు - కఠినంగా ఉండలేకపోవడమే చిక్కు వచ్చింది.

హైకోర్టులో ప్రాక్టీసు చెయ్యటానికి పోతున్న ఒక అనుభవశాలి అయిన ప్లీడరు క్రిందికోర్టులో తన కున్నఫైలు జూనియరుకు ఒప్పగిస్తూ ఈ క్రిందివిధంగా సలహా ఇచ్చాడు.

"మనవృత్తిలో ఉన్నపరమ రహస్యం ఏమిటంటే ఏనాడూ మరొక ప్లీడరు తెలివిగలవాడని ఒప్పుకోక పోవటమే."

ఆ జూనియరు అతనివంక ఒకనిమిషం ఆశ్చర్యంగా చూసి ఇలా అన్నాడు. "ఆ హా హా! ఎంతచచ్చు సలహాలు ఇస్తారండి మీరు?"

గొల్లపూడి కేశవరావు, నూజివీడు.

చిట్టచివరి నిమిషంలో మనస్సుని నిగ్రహించుకోబట్టిగాని లేకపోతే చాలా దూరం వెళ్లిఉండును - వెళ్లలేక వెళ్లలేక కళ్లనీళ్లు పెట్టుకొని వెళ్లేడు. కుటుంబానికి పెద్దకుర్రవాడు. తనకంటే చిన్నవాళ్లయిన అన్నదమ్ములనీ అక్కచెల్లెళ్ళనీ అతనే చదివించాలి. అయినా, అబ్బే, ఆలోచించడానికి ఏంలేదు అయితే పాపం అటువంటి అమాయకుడు—ఏ వలల్లోనూ పడకుండా అతన్ని ప్రకృతే కాపాడాలి—

ఒంటరిగా ఉన్న స్త్రీ అంటే ఏవో కొన్ని అపవాదుల ధూళి రేగగొడితేనే గాని తృప్తి ఉండదు కొందరికి.

ప్రజలకు తాను రోజూ స్కూలుకి వెళ్ళిరావడం, ఒంటరిగా ఒకరితో సంబంధం లేకుండా ఉన్న ఇంటిలో ఉండడమూ అలవాటయిపోయినట్టే ఉంది. దృష్టి అంతా కొత్తగా చేరిన వారిమీద కేంద్రీకృతమయి ఉంది.

సత్యవతిని గూర్చిన పుకార్లు అట్టే కాలం అవిధంగా ఉండకుండా, అవి యథార్థమేనని తన పెళ్ళిమూలంగా ఋజువుచేసింది. అయితే అందరూ అనుకొన్నట్టు ఉద్యోగంమాత్రం మానలేదు, ఆ సావకాశం కూడా అక్కర లేదు, భర్త పాపం ఏమీ ప్రాక్టీసు లేని ప్లీడరట.

ఇన్నాళ్ళూ చూడనే లేదు, కాచుకునే రూములో కూర్చొనిఉండగా, అల్లరిపిల్ల విశాల, జుట్టులో తెల్లబడ్డ వెండ్రుక ఒకటి తీసి చూపించింది.

# ★ శారదరాత్రి ★

ఏమిటేమిటీ?

ఏమిటత్తయ్యా, అలా వింతగా అడుగుతావు. నేను కుముదాన్ని - ట్రెయినింగు ఫస్టు క్లాసులో పాసయేను. ఉద్యోగం ఆర్డరుకూడా వచ్చింది మీ స్కూల్లోనే - కాదు మన స్కూల్లోనే...

చూడత్తయ్యా! ఏదో విదేశాలనుండి వింత జంతువు వచ్చిందన్నట్టుగా చూస్తారు, ఆడది జోడూ గొడుగూ వేసుకొని వెళ్తొంటే.—ఈ రకపు చాపల్యం అంతరించే పర్యంతం.

దానికేంలే, చాపల్యం ఎక్కడికి పోతుంది—అది ఉన్నా, ఒక్కొక్క వ్యక్తిమీద ప్రత్యేకించిన దృష్టి అని అట్టె కాలం నిలవగులే. వాళ్ళూ అలవాటుపడిపోతారు, మనమూ అలవాటుపడిపోతాము. మనలనుగురించి ఏమాత్రమూ ప్రత్యేకించి చూడరు త్వరలోనే. మన తరువాత వచ్చిన వాళ్ళ రాకపోకలే విశేషంగా చూడబడతాయి—

అంతే నంటావా? అత్తయ్యా!

అయితే విచారిస్తున్నావా?

లేదత్తయ్యా! నీతోపాటు ఏం చెయ్యడమన్నా నాకు పరమానందమే.

అగే కూడదు, అలా వ్యక్తి ఆరాధనలాగ కాకుండా స్వంతంగా ఆలోచించి అవలంబించాలి.

అదంతా నాకేం తెలీదు; నీకేది బాగుంటే నాకూ అదే బాగుంటుంది.

* * *

ఇదేమిటి కుముదం? నువ్వు వచ్చేసేవు?

అవునత్తయ్యా! నేనూ రిటైరయిపోయాను.

అదేమిటి, నువ్వింకా...

బాగా చిన్నదాన్ని అంటావు. ఇంక మరి చిన్న పెద్దలతో ఏమిటి సంబంధం. నువ్వు చెప్పినట్టు, ప్రజలకి నేనూ అని వ్యక్తిగా రూపించడం లేదు, ఊరికే కాలక్రమానుగతంగా స్కూలుకి పోయివచ్చే ఒక యంత్రంలా అయిపొయ్యాను.

అంచేత, ఇప్పుడు రిటైరయినా ఒకటే మరి ఇరవైఏళ్లు పోయినాక రిటైరయినా ఒకటే. అయినా, నువ్వొంటరిగా, ఉండడం నాకేం బాగుండదు—

అదుగో అదే నేను వద్దనేది - మంచయేది, చెడ్డయేది, నన్ను ఒక ఉదాహరణగా పెట్టుకోకుండా, నీ అంతట నువ్వు నిర్ణయించుకోవాలి.

అదేదో నాకు తెలియదు, గాని, ఇంత కాలం అని నిశ్చయం లేదుకదూ—. ఎప్పుడు రిటైరైనా ఒక్కటే—

* * *

కుముదం, ఎవరే ఈ పిల్లిపిల్ల?

అలా అంటే ఒప్పుకోనత్తయ్యా! నా బంగారు తండ్రి నా రత్నాలబాబు! నా వరహాలమూట—

నీ కంటికి అందరూ రత్నాలూ మాణిక్యాలే. ఎంతసేపీ భోగం, పిల్లవాడు బిగ్గరగా పాలకి ఏడిచేవరకే—

లేదయ్యా- కొనేసుకొన్నాను. నా బాబు ఎప్పటికీ నావాడే - నా బాబుకోసం మళ్ళీ నేను నౌఖిరీ చేస్తాను—

కొనేసుకొన్నావు - బాగుంది! కొనుక్కొని తెచ్చుకొంటే కొడుకవుతాడులే?

ఎందుకవడూ? వెయ్యిరూపాయిలిచ్చి కొనుక్కొన్నాను. ఎప్పుడూ మరి ఈ ఊసెత్తకుండా ఉండడానికి ఒప్పుకొంది తల్లి - అసలీ ప్రాంతాల్లోనే ఉండకుండా వెళ్లిపోతూంది. ఇంతకంటె మరి నాకీ వయస్సులో పిల్లలు వచ్చేసాధనం ఏముంది? నన్నెవరు చేసుకొంటారు? నీకు నన్ను చూసి ఈర్ష్యగా ఉందికదూ? ఈర్ష్య! నాకెందుకు ఈర్ష్య! ఏదా?

* * *

శారద గాభరాగా కళ్లువిప్పి చూసుకొంది-కుర్చీ, బల్ల, డాబా అన్నీ మామూలుగానే ఉన్నాయి. చంద్రబింబం ఇంక కొద్దిలో అస్తమించబోతూంది-తన చేతులు, వేళ్లు ఇంకా మృదువుగా అందంగానే ఉన్నాయి. చిన్నతనంలో ఎప్పుడో అడుగున పడిపోయిన సంగతులతోపాటు భవిష్యత్తుని గూర్చిన భయాలు అన్నీ పెనవేసుకొని జాగ్రదజాగ్రదవస్థల పొలిమేరలలో ఏమేమో సంచలనం సృష్టించాయన్న మాట?

నిజమే, కుముదాన్ని కేవలం తనకు ప్రతిరూపంగా తయారు చెయ్యడానికి తనకు ఉన్న అధికార మేమిటి?

మంచిగానీ, చెడ్డగానీ తన జీవితంతో ఆడుకొందికీ, చిత్తం వచ్చిన ప్రయోగాలు చేసుకొందికీ తనకి అధికారం ఉండవచ్చును కాని, ఇంకొకరి జీవితం...అందులోనూ ఇప్పుడే బొద్దుగా ఉంది కుముదం - ఇప్పటి కది అందాని కొక లోటుగా కనిపించక పోయినా మరొక నాలు గేళ్లుపోతే, ఆమె నెవరూ పెళ్లిచేసుకొనేవారంటూ రాక పోతే...

సాంసారిక జీవితంలో ఎన్నో ఇబ్బందులుండవచ్చును - గాని, అగాధమయిన హృదయాన్ని హత్తిపట్టుకొనే అనుభవాలు ఏమాత్రం వాంఛనీయమయినవి కావా? ఎంత పరిశుభ్రమయినదీ ఎగుడు దిగుడులు లేనిదీ అయిన రోడ్డైతేమటుకు, అనంతంగా ఒక. లక్ష్యం లేకుండా గాఢమయిన అనుభూతి లేకుండా చేసే ప్రయాణం ఒక విధమయిన పలాయనవాదమే. అయితే ... వంటి కొందరి కది తప్పనిసరి కావ... ఎందుకవుతుంది, తనకే నిజంగా ఉ... ఉంటే...అదంతా వేరేసంగతి. ... తనువంటి ప్రక్కదారిని పడి, త... తాము కుంచించుకుపోయి, హృదయ... సంబంధం లేని, దైనికచర్యనిర్వ... పరమార్థమనుకొనే మనుష్యులు ఎకు... తయారవకూడదు. ఉద్యోగం చెయ్య... సంగతి వేరు - ఒంటరిగా, సంఘ... మానవజీవితంలోని వడిదుడుకులకీ, ... ఆశాభంగాలకీ దూరంగా అంటక... ఉండే పద్ధతి వేరు - కాలానికి ము... సాగిపోయే గుణం తప్ప వెనక్కి తి... పద్ధతి తెలీదు, కాగా, జీవితాన్ని ... ఒక్కనఉండి అంతా బాగా తెలు... అప్పుడు అనుభవించడం అంటూ ఉ... ఆ జ్ఞానం వచ్చేసరికి అనుభవించే ... లయినా దాటిపోతాయి; లేదా, ... విరక్తిఅయినా కలుగుతుంది.

* * *

ఏమిటత్తయ్యా, ఇంత ... లేచేవు?

ఏమీ లేదు, లే, గబగబా! పద... ఎక్క - రైల్లో మొగం కడుక్కో... నీ బట్టలూ అవీ, అన్నీ నేను ... సర్దేను - టైమవుతోంది. రైలు అం... అందదో?

అవివాహితు రాలయి ఒక నటీమణిని ఆమె స్నేహితురాలు ప్రశ్నించింది.

"నీకు పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశ్యమే లేదా?"

"ఉంది. వరుడు కూడా దాదాపుగా నిశ్చయమైనట్లే. మా స్టూడియోలోని పబ్లిసి... అతను."

"అలాగా?"

"అతనొక్కడే కదా నను... నా, అందచందాలని, నా న... నను విసుగులేకుండా ప్రశం... సిస్తున్నాడు. అయితే ఇంకా అతని అభిప్రాయం కనుక్కో... లేదు."